Isuzu Motors India (P) Ltd.
9th Floor, Prestige Centre Court, Vijaya Forum Mall,
No. 183, NSK Salai, Vadapalani, Chennai – 600 026,
TN, India | www.isuzu.in
CIN No. U35990TN2012FTC087295
www.facebook.com/IsuzuMotorsIndia

**Press Release**
09, February 2017



| **Contact:** | **Telephone:** |
|---|---|
| Balaji Kannan | +91 44-66-111-855 |
| Rahul Sharma | +91 85060 06866 |



# ఆంధ్రప్రదేశ్‌లో తమ డీలర్‌షిప్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసిన ఇసుజు మోటార్స్, విజయవాడలో నూతన డీలర్‌షిప్ ప్రారంభం

- ఆంధ్రప్రదేశ్‌లో ఇసుజు మోటార్స్‌కు 4వ డీలర్‌షిప్

09 ఫిబ్రవరి 2017, విజయవాడ ః ఇసుజు మోటార్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తమ ఫుట్‌ప్రింట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో మరింతగా విస్తరిస్తూ తమ నూతన డీలర్‌షిప్ ఔట్‌లెట్ – మహావీర్ ఇసుజును విజయవాడలో నేడు ప్రారంభించింది. కంపెనీకు ఆంధ్రప్రదేశ్‌లో మూడు డీలర్‌షిప్‌లు – విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతిలో ఉన్నాయి. ఇప్పుడు విజయవాడలో ప్రారంభించిన ఈ డీలర్‌షిప్‌తో ఆంధ్రప్రదేశ్‌లో 4వ డీలర్‌షిప్ తెరిచినట్లయింది. ఈ నూతన డీలర్‌షిప్ ప్రారంభోత్సవ సందర్భంగా ఇసుజు మోటార్స్ ఇండియా తమ ఇసుజు డీ–మ్యాక్స్ వీ –క్రాస్ అడ్వెంచర్ యుటిలిటీ వాహనాన్ని కూడా ఆవిష్కరించింది.

ఈ సందర్భంగా శ్రీ హిటోషీ కోనో, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, ఇసుజు మోటార్స్ ఇండియా మాట్లాడుతూ ''మహావీర్ గ్రూప్‌తో భాగస్వామ్యం చేసుకోవడం పట్ల మేం చాలా ఆనందంగా ఉన్నాం. విజయవాడలో మా అధీకృత డీలర్‌గా ఈ గ్రూప్ వ్యవహరించనుంది. విజయవాడలోని వినియోగదారులు, ఉత్పత్తి నాణ్యత సేవల పట్ల తమ అంచనాలు మించి ఇసుజు వాహనాలను కనుగొనగలరు. మా తయారీ కార్యకలాపాలు ఇక్కడే ఉన్నాయి కాబట్టి మాకు ఆంధ్రప్రదేశ్ అత్యంత కీలకమైన మార్కెట్. అంతేకాకుండా మా వృద్ధి వ్యూహంలో ఈ రాష్ట్రం మాకు అత్యంత కీలకభాగం. ఆంధ్రప్రదేశ్‌లో తయారై, అమ్మకాలు సాగించే ఇసుజు వాహనాలపై 100 శాతం మోటార్ వాహనా పన్ను మినహాయింపు లభిస్తున్న కారణంగా ఈ ప్రాంతంలో అత్యధికంగా కవర్డ్ అయిన బ్రాండ్‌గా ఇసుజును రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నాం.

శ్రీ యశ్వంత్ జబక్, ఛైర్మన్–మహావీర్ గ్రూప్ మాట్లాడుతూ '' విజయవాడలో ఇసుజు మోటార్స్‌కు ప్రాతినిధ్యం వహించడాన్ని మేం గర్వంగా భావిస్తున్నాం. హైదరాబాద్, విశాఖపట్నం, రాజమండ్రిలలో డీలర్‌షిప్‌లను కలిగి ఉండటం ద్వారా ఇసుజుతో మాకు సుదీర్ఘఅనుబంధం ఉంది. ఇప్పుడు విజయవాడలో ఆ బంధాన్ని కొనసాగిస్తున్నాం. ఇసుజు బ్రాండ్– మరీ ముఖ్యంగా వీ–క్రాస్ అడ్వెంచర్ యుటిలిటీ వాహనానికి ఈ ప్రాంతంలో కార్యకలాపాలు ప్రారంభం అయిన నాటి

నుంచి అత్యుత్తమ స్పందన లభిస్తుంది. మా నూతన డీలర్‌షిప్‌తో కంపెనీ యొక్క అత్యున్నత ప్రమాణాలు కలిగిన అమ్మకాలు, సేవల ద్వారా ఇసుజు వాహనాలకు ఉన్న డిమాండ్‌ను అందుకునే ప్రయత్నం చేస్తాం'' అని అన్నారు.

విజయవాడలోని ఈ నూతన డీలర్‌షిప్ సదుపాయం మహావీర్ ఇసుజు, ఈ ప్రాంతంలోని వినియోగదారులకు ప్రపంచశ్రేణి ఇసుజు వాహనాలను పొందే వీలును కలిగిస్తుంది. ఈ షోరూమ్‌ను అత్యంత కఠినమైన ఇసుజు డీలర్‌షిప్ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరిగింది. ఈ షోరూమ్ వ్యూహాత్మకంగా ఏర్పాటుచేయడం వల్ల ఇది సందర్శకులు, వినియోగదారులకు సౌకర్యవంతమైన యాక్సెస్‌ను అందిస్తుంది. ఈ డీలర్‌షిప్ ఉద్యోగులకు ఇసుజు నిపుణుల సమక్షంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. అందువల్ల నాణ్యమైన కస్టమర్ సేవల అనుభవాలను వారు అందించగలరు.

వీ-క్రాస్‌తో సహా మొత్తం శ్రేణి ఇసుజు వాహనాలను ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సిటీ వద్ద నున్న ప్లాంట్‌లో అత్యధిక స్థాయి లోకలైజేషన్‌తో తయారుచేస్తున్నారు. శ్రీ సిటీ వద్ద ఈ ప్లాంట్‌ను ఏప్రిల్ 2016లో ప్రారంభించారు. ఇసుజుకు చెందిన ఈ స్టేట్ ఆఫ్ ద ఆర్ట్ తయారీ కేంద్ర వార్షిక సామర్థ్యం సాలీనా 50వేల యూనిట్లు. అంతర్జాతీయంగా ఇసుజు తయారీ కేంద్రాలలో అత్యంత కీలకమైన ప్లాంట్‌గా ఇది నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో తయారై, అమ్మకాలు సాగించే ఇసుజు వాహనాలకు 100 శాతం మోటార్ వాహన పన్నుమినహాయింపు లభిస్తుంది. మరో ఐదేళ్ల పాటు ఈ రాయితీ ఇసుజు వాహనాలకు లభిస్తుంది. ఈ ప్రోత్సాహకాన్ని ఏపీ జీవో ఎం ఎస్ నెంబర్ 67, 18 నవంబర్ 2016 ద్వారా అందిస్తున్నారు. ఈ జీవోకు సంబంధించిన మరిన్ని వివరాలను వద్ద http://goir.ap.gov.in/. పొందవచ్చు.

ఇసుజు డీ-మ్యాక్స్-వీ-క్రాస్ భారతదేశపు మొట్టమొదటి అడ్వెంచర్ యుటిలిటీ వాహనం మరియు తమ సహచరులలో ప్రత్యేకంగా ఉండాలని కోరుకోవడంతో పాటుగా సాహసోపేత అనుభవాలను కోరుకునే ఎస్‌యువీ కొనుగోలుదారులకు అనువైనదీ వాహనం. వీ-క్రాస్ వాహనాలు అత్యధిక సామర్థ్యం కలిగిన 4WD తో వస్తుంది. అత్యాధునిక ఎస్‌యువీ ఫీచర్లు మరియు భారీ ప్రాక్టికల్ లగేజీ డెక్ దీనిలో ఉంది. ఇసుజు డీ-మ్యాక్స్ వీ-క్రాస్‌కు లైఫ్‌స్టైల్ వెహికల్ ఆఫ్ ద ఇయర్‌గా 09వ BBC Topgear అవార్డులు, 17వ CNBC TV18 Overdrive అవార్డులు అందుకుంది.

ఇసుజు డీ-మ్యాక్స్ వీ-క్రాస్‌ను ఆకర్షణీయమైన ధర 13,25,442 రూపాయలు (ఎక్స్‌షోరూమ్, విజయవాడ)లో అందిస్తున్నారు.

*ఇసుజు మోటార్స్ (ఇండియా) గురించి :*

టోక్యో, జపాన్ ప్రధానకేంద్రంగా ఇసుజు మోటార్స్ లిమిటెడ్ అంతర్జాతీయంగా లైట్, మీడియం మరియు హెవీ కమర్షియల్ వాహనాలు , యుటిలిటీ వాహనాలు మరియు డీజిల్ ఇంజిన్లు తయారుచేస్తోంది. 25 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థ అంతర్జాతీయంగా 100 దేశాల్లో తమ ఉత్పత్తులని విక్రయిస్తుంది. కమర్షియల్, పికప్స్ వాహన

Isuzu Motors India (P) Ltd.
9th Floor, Prestige Centre Court, Vijaya Forum Mall,
No. 183, NSK Salai, Vadapalani, Chennai – 600 026,
TN, India | www.isuzu.in
CIN No. U35990TN2012FTC087295
www.facebook.com/IsuzuMotorsIndia

విభాగంలో ఎన్నో మార్కెట్‌లలో లీడర్‌గా ఇసుజు కొనసాగుతుంది. అంతర్జాతీయంగా 6 లక్షల యూనిట్లను కంపెనీ తయారు చేసి అమ్ముతుంది.

ఇసుజు మోటార్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎంఐ), ఇసుజు మోటార్స్ లిమిటెడ్, జపాన్‌కి అనుబంధ సంస్థ. చెన్నయ్, తమిళనాడులో ఆగస్టు 2012లో ప్రారంభమైంది. కంపెనీ ప్రస్తుతం ఇసుజు డీ-మ్యాక్స్ పికప్స్‌ను వ్యక్తిగత మరియు కమర్షియల్ వాహన విభాగాలలో అందిస్తుంది. ఇసుజు వాహనాలు తమ రిలయబిలిటీ మరియు పనితీరు పరంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందినవి.ప్రపంచవ్యాప్తంగా సుప్రసిద్ధమైన ఈ వాహనాలు భారతీయ మార్కెట్‌లో సైతం ప్రాచుర్యం పొందాయి. ఇందుకు అవి వినియోగదారులకు అందిస్తున్న విలువ ప్రతిపాదనలే కారణం.

ఇసుజు తమ స్టేట్ ఆఫ్ ద ఆర్ట్ తయారీ కేంద్రాన్ని శ్రీ సిటీ, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద ఏప్రిల్ 2016లో ప్రారంభించింది. 107 ఎకరాల్లో ఈ ప్లాంట్ విస్తరించి ఉంది. నాణ్యత మరియు కమిట్‌మెంట్‌తో భారతీయ మార్కెట్‌పై బలీయమైన దృష్టితో తమ తయారీ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఇసుజు మోటార్స్ తమ వాహన ఉత్పత్తిని 70శాతం లోకలైజేషన్‌తో చేస్తున్నారు. భవిష్యత్‌లో దీనిని మరింతగా వృద్ధి చేయనున్నారు. తొలుత ఈ తయారీ కేంద్ర సామర్థ్యం 50వేల యూనిట్లు కాగా భవిష్యత్‌లో 120000 యూనిట్లకు పెంచుకోవచ్చు.

ఇసుజు తమ డీలర్‌షిప్‌లను భారతదేశంలోని 28 నగరాల్లో కలిగి ఉంది. మరింత సమాచారం కోసం www.isuzu.in సందర్శించండి.